జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 4,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## హెచ్ సి యు భూములను పరిరక్షించండి

**- పార్లమెంటులో గలమెత్తిన ఎంపీ రవిచంద్ర**



వరంగల్ సిటీ, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు) భూములు అన్యాక్రాంతం కాకుండా,వాటి పరిరక్షణకు తన వంతు కృషి సల్పుతున్నారు. గచ్చిబౌలి వద్ద నెలకొన్న ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా.. 2లో

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను

# త్వరగా పూర్తి చేయాలి



**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**- దామెర మండలం ల్యాదెళ్లలో ఏర్పాటు చేస్తున్న శిక్షణ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

దామెర, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండల, ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి - హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని గురించి ఏర్పాట్లను గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ...

వివరాలు 2లో

## యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని

# సద్వినియోగించుకోవాలి

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తిచేయాలి**

**ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) : యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచ ుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వం- ుకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో %https://tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని,అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ..

వివరాలు 2లో

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**- దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) : దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని హైదరాబాద్ రోడ్ లో గల కళ్లెం కమాన్ వద్ద వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరా స్వామి, కురుమ కుల సంఘం నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూములను పరిరక్షించండి

కేంద్రాన్ని మరో సారి కోరారు. అత్యంత విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి మంగళవారం రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, బుధవారం సహచర ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే. అలాగే, ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవాలని చూసినా కూడా ఆయన ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు వైఖరిని ఎండగట్టారు. విద్యా,పరిశోధనా, నైపుణ్యాభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకి చెందిన విలువైన ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు. హెచ్ సీయు క్యాంపస్ లోని ఈ భూముల్లో నీటి వనరులతో పాటు అరుదైన వృక్ష సంపద,పక్షి జాతులు,భారీ రాళ్ల వరుసలు, జింకలు,మన జాతీయ పక్షి అయిన నెమళ్లు,తాబేళ్లు, సరీసృపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,వాటి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వృక్షాలను రాత్రిపగలు అనే తేడా లేకుండా జేసీబీలు,ప్రొక్లైనర్లతో యధేచ్ఛగా నర్కేస్తున్నారని,వద్దని అడ్డుపడుతున్న విద్యార్థులు,అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా సభకు సమర్పిస్తానని ఆయన తెలిపారు. కూడా చెట్లను నరికేస్తూ పచ్చదనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే హక్కు ఎవరికి కూడా లేదని,ఈ భూములను వేలం వేయకుండా, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

## యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలి

ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ధ్రువపత్రాల జారీలో వేగం పెంచాలని, త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముజ్తబా, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి గ్రామ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి**



**హసన్ పర్తి, ఏప్రిల్-03(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హసన్ పర్తి జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్లో హసన్ పర్తి పౌర సమాజం జేఏసీ చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హసన్ పర్తి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి, కన్వీనర్ గా పెద్దమ్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్ గౌరవ అధ్యక్షులు గా గురుమూర్తి శివకుమార్ గౌరవ సలహాదారుగా అనుమాండ్ల విద్యాసాగర్, కో కన్వీనర్ దీకొండ బిక్షపతి, ఎస్టి రమేష్, ఉపాధ్యక్షులు దాడి రాజు యాదవ్, నల్ల కిరణ్, పెద్దమ్మ క్రాంతికుమార్, ముదిరాజ్,మానుపాటి రమేష్, గోపరాజు కుమారస్వామి, పోతరాజు మధుకర్, కోశాధికారిగా జనగాని ప్రశాంత్ గౌడ్, ఉపకోశాధికారి మేకల హరిశంకర్, కార్యదర్శులు వేల్పుల సాయికుమార్,శీలం వంశీ, సంయుక్త కార్యదర్శులు పెద్దమ్మ ప్రశాంత్, వెలిగేటి తిరుపతిరెడ్డి, మీడియా ఇంచార్జ్ చిరంజీవియాదవ్ కార్యవర్గ సభ్యులు మట్టెడ సుమన్, మర్రి శ్రీనివాస్, కర్ణ కంటి రాకేష్ చారి, బొల్లు యుగేందర్, ఉప్పుల సురేందర్, సట్కూరి సంతోష్ రాజ్, గంట నగేష్ కన్నయ్య, ఓదెల కనకయ్య, ఎస్టి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ..పట్టణ సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వం, అధికారుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకు వెళ్లడానికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి కమిటీ పనిచేస్తుందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకవెళ్లేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటేటి భాస్కర్ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు హసన్ పర్తి,గ్రామ పురోహితులు గురుమూర్తి గురుదత్తు, %దీ=హా% యూత్ నాయకులు జిర్ర అనిల్ కుమార్ దాసరి నగేష్, విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చెన్నూరి శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు ఇమ్మడి రాజేందర్,%=ుజ% కార్మిక సంఘం నాయకులు మేకల యుగేందర్ మొదలగువారు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి



**దామెర, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండల, ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి - హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని గురించి ఏర్పాట్లను గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ ఉపాధి అంశాల గురించి తెలియజేసేందుకు శిక్షణ కేంద్రంలో అనువుగా భవనం ఉండాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు శిక్షణా కార్యక్రమాలు అందించే ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్డీవో డాక్టర్ కె నారాయణ, తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులది కుటుంబ పాలన.. మాదీ ప్రజా పాలన

**– ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**




**మరిపెడ,ఏప్రిల్03(ప్రజాజ్యోతి) :** గత పాలకులది కుటుంబ పాలన.. మాదీ ప్రజా పాలన,60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని,నాడు ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ,పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ చేసిన సంస్కరణలతోనే నేటికి దేశం నడుస్తోందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని తానంచర్ల,బురహాన్ పురం, గుండెపుడి గ్రామాల్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని పలువురు రేషన్ కార్డు దారులకు వారి కార్డుకు కేటాయించిన బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అంబానీలను,అదానీలకు కుబేరులను చేస్తుంటే ఇక్కడ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఎప్పటికి పేద,బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమన్నారు. గత బీఆర్ఎస్ నాయకులు కుటుంబ పాలన పేరుతో రూ. 18వేల కోట్లతో ఉన్న రాష్ట్రాన్ని పాలించి ప్రజలు ఓడించే సమయానికి రూ. 8లక్షల కోట్ల అప్పులు వడ్డీలతో కలిపి చేసి పోయారన్నారు. ఈ భారం కూడా వారు తెలంగాణ ప్రజలపైనే మోపి రాష్ట్రాన్ని మరింత అగాధంలోకి నెట్టారన్నారు. రాష్ట్రం అంతా అప్పుల ఊబిలో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ధరల పెంపు అనే భారం మోపకుండా మహిళలకు ఉచిత బస్సు,రూ. 500లకే సిలిండర్, 200ల యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తూ ఏడాదిలో సగటు మధ్య, పేద కుటుంబాలకు సుమారు రూ. 20వేల వరకు ఆదా చేయిస్తోందన్నారు. గత పాలకుల మాదిరిగా రిజిస్ట్రేషన్లు, నిత్యవసరాలు ,పెట్రోలు,డిజీల్,స్టాంప్స్, పన్నులు,కరెంటు బిల్లులు వంటివి పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టిందని కానీ తాము అధికారంలోకి వచ్చాకా అవేవి పెంచకుండా అప్పుల భారం ప్రజలపై పడకుండా పేద ధనికా తేడా లేని ఆర్థిక సమానత్వం తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, కేటీఆర్, హరిష్ రావు, కవిత,సంతోష్ రావులు మాత్రమే లబ్ధి పొందారని,పేదల మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ఆరోపించారు. అంతే కాకుండా నాడు టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు చందాలపై నడిపారని, కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ. 1200కోట్లు ఉన్నాయని, అందంతా ప్రజల సొమ్ము కాదా ఒక్కసారి తెలంగాణ ప్రజానీకం గుర్తించాలన్నారు. కేసీఆర్ తిన్నా.. రైతు బంధు ఇచ్చాడు అనే వారు ఒకసారి పునరాలోచన చేసుకోవాలని,ప్రతి ఏటా వందల ఎకరాలు ఉన్న రైతులకు రైతు బంధు వేసి వారిని కోటీశ్వరులు చేశారన్నారు. గుట్టలకు, బీడు భూములకు,రోడ్లకు సైతం గత పాలనలో రైతు బంధు వేశారని కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో సన్నకారు రైతులకు మాత్రమే రైతు భరోసా వేసి పథకంలో పారదర్శకత వహిస్తున్నామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఒక్కొక్కటిగా రైతులకు అందిస్తామని,తనకు కూడా రైతు భరోసా పడలేదని,ఆర్థిక వెసులుబాటు చేసుకుంటు అందరికి వేస్తున్నామని రైతు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల లబ్ధి చేరకుండా చేస్తున్నారు..

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాటిని అడ్డుకునేందుకు విశ్వశక్తులు ఒడ్డుతున్నాయన్నారు. ప్రజల్లో లేని అపోహాలు సృష్టిస్తూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలు చేస్తున్నారని,ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలోని సాధరణ రైతాంగానికి,పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరగకూడదని బీఆర్ఎస్ మోకాలడ్డుతున్నారన్నారు. తెలంగాణ యువతకు ఇప్పటికే 55వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని,రానున్న రోజుల్లో మరిన్ని అందిస్తామన్నారు. ఐటీ సెక్టార్ ను మరింత బలోపేతం చేసి ఉపాధి పెంచి వేల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయత్నిస్తుంటే అమాయక స్టూడెంట్స్ ను రెచ్చగొట్టి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనించి ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**– మూడు గ్రామాలకు 18నెలల్లో..**

తానంచర్ల,బురహాన్ పురం,గుండెపుడి గ్రామాల రైతులకు సుమారు రూ. 22కోట్ల లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. తానంచర్ల రెవెన్యూ పరిధిలోని 703 మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 6.09కోట్లు,రైతు భరోసా కింద 1773మంది రైతులకు రూ. 17లక్షలు, అదే విధంగా గ్రామ అభివృద్ధికి రూ. 54 లక్షల పనులు చేయించటం జరిగిందన్నారు. బురహాన్ పురం గ్రామంలో 162 మంది రైతులకు రూ. 13.83కోట్ల రుణ మాఫీ,రైతు భరోసా 378మంది రైతులకు రూ. 34లక్షలు,ప్రమాదవశాత్తు చనిపోయిన ఇద్దరు రైతులకు రూ. 10లక్షలు రైతు భీమా అందించగా మరో చనిపోయిన రైతు కుటుంబానికి రూ. 5లక్షలు అందించాల్సిఉందన్నారు. గుండెపుడి గ్రామంలో రైతు భరోసా 1005మందికి రూ. 84లక్షలు, రుణమాఫీ కింద 243మంది రైతులకు రూ. 2.36కోట్లు, అంతే కాకుండా గ్రామంలో అభివృద్ధి పనులకు సుమారు రూ. 40లక్షల కేటాయించినమన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, రామసహాయం పురుషోత్తమ రెడ్డి, పానుగోతు రాంలాల్,గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, తానంచర్ల నాయకులు కందిబండ ప్రసాద్,రామసహాయం శశినందన్ రెడి, పాశం నరేష్ రెడ్డి,తేజావత్ నెహ్రు నాయక్,గుగులోతు రమేష్,శ్రావణ్ రెడ్డి, పాశం సుధాకర్ రెడ్డి,రావుల వెంకట్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,గుండెపుడి నాయకులు మాజీ ఎంపీటీసీ సురబోయిన ఉప్పలయ్య,గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం దామోదర్ రెడ్డి,ప్రత్యేక అధికారి కిరణ్,తహసీల్దార్ సైదులు, ఆర్ఐ శరత్ చంద్ర,ఎంపీడీవో విజయ, మిషన్ భగీరథ డీఈ స్వామిదాసు, విద్యుత్ ఏడీఈ అజయ్,ఏఈ పావని, పీఆర్ ఏఈ అజయ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెన్నారావుపేట:ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గురువారం రోజు పంపిణీ చేశారు.. చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ హరియా నాయక్ తండా కి చెందిన బాధవత్ అమ్రు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ 14 వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న మాజీ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వామి నాయక్ నాయకులు బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ బాధవత్ బాలు నాయక్ తేజావత్ భద్రు మాలోత్ పూల్ సింగ్ ఇస్లావత్ వీరు నాయక్ లావుడ్యా రాం సింగ్ తేజావత్ శివ కిషోర్ కరెడ్ల శివ బీమా నాయక్ దేవా నాయక్ గొడిశాల రాజు మల్లు లచ్చిరామ్ మహిళలు భద్రమ్మ లక్ష్మీ ఈరమ్మ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ.1లక్ష 48 వేల పంపిణీ



చెన్నారావుపేట:ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గురువారం రోజు పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపెల్లి కి చెందిన చింతకింది వెంకటేశ్వర్లు కాసాని మల్లయ్య కుక్కల సుస్మిత లు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మొత్తం విలువ 1 లక్ష 48 వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి అందే వెంకటేశ్వర్లు మల్లారెడ్డి నరేందర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్ శ్రీనివాస్ రెడ్డి భిక్షపతి లక్ష్మారెడ్డి పులి సారయ్య వెంకన్న యాకయ్య రాజు నాగరాజు కొమ్మాలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం



తొర్రూరు, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని తొర్రూరు డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి డిటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశవ్యాప్తంగా ఎక్కడా లేని సన్న బియ్యం పంపిణీ తెలంగాణలో ప్రారంభమైందని తెలిపారు. ప్రతి వ్యక్తి కడుపునిండా తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు అనపురం వెంకన్న గౌడ్, వీరమనేని రాజు ,కుమార్ దీకొండ ఎల్లన్నపాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు




భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): ఐ ఎన్ టి ఎస్ ఓ నిర్వహించిన పరీక్షా ఫలితాలు బుధవారం రోజున విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో భూపాల్ పల్లి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 125 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. ఇందులో మొదటి బహుమతి వెన్నంపల్లి విసూత్న,3వ తరగతి, మూడవ బహుమతి ఎస్ నక్షత్ర 6వ పి. సాయి రక్షిత్,5వ, నాలు గవ బహుమతి, ఎం శ్రీ సాత్విక 7వ ఐదవ బహుమతి, గాదర్ల ఆదితి 5వ, మరియు దుబాషి వెన్నీల,రామంచ సిరి చందన సాధించారు. అదేవిధంగా 39 కన్సోలేషన్ బహుమతులు, 8 స్పెషల్ బహుమతులు, 59 గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు.. ప్రిన్సిపల్ చీరాల అనిల్ మాట్లాడుతూ నేటి పోటీ పరీక్షలను ధీటుగా ఎదుర్కోవడానికి ఇలాంటి జాతీయస్థాయి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల యొక్క మేధాసంపత్తిని పెంచడమే శ్రీ చైతన్య కరికులమని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ వెన్నంపల్లి భాస్కర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాల్లో సన్నబియ్యం సంబరాలులి

**- ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



చెన్నారావుపేట, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ .. చెన్నారావుపేట మండలం లోని కోనాపురం పాత ముగ్దుం పురం గ్రామాల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎమ్మార్వో మరియుచెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్నేబోయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేష్,తప్పెట రమేష్,మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు కిరణ్ గౌడ్ నారాయణ రెడ్డి కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురం మల్లయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి రాజశేఖర్ పోలేపల్లి బిక్షపతి మండల నర్సింహా రావులు లింగమూర్తి చారి అలువాల శీను కీసర రమేష్ ఐలయ్య వెల్దె రఘు యాకయ్య సదానందం శ్రీనివాస్ బుర్రి అశోక్, మైదం రాకేష్ రాజేందర్ రంజిత్ పయిండ్ల యాకయ్య కర్రె రమేష్ సుకుమార్ రాజు శివ సి ఈఓ రేషన్ డీలర్లు మహిళలు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ మండల నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మంద చిన్న**

**-ప్రధాన కార్యదర్శిగా ములుగురి స్వామి**



చెన్నారావుపేట,ఏప్రిల్ , 3 (ప్రజాజ్యోతి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాన్యశ్రీ పిడమర్తి రవి అన్నగారు రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ అన్న, కొడారి వినాయకరావు ,ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి నర్మెట యాదగిరి ,నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, మంద విజయ్ ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా తిమ్మరాయన్ పహాడ్ గ్రామానికి చెందిన మంద చిన్న ,జోజీపేట నారాయణ తండా కు చెందిన ములుగురి స్వామి, ఉపాధ్యక్షులుగా ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన అర్కాల రాజేందర్, సహాయ కార్యదర్శి జల్లి గ్రామానికి చెందిన ఎర్ర సాగర్, ఉపాధ్యక్షులు జన్ను నరేష్, అమీనాబాద్ కార్యదర్శిగా ఖాదర్ పేట గ్రామానికి చెందిన తుమ్మలపల్లి అనిల్, కోనపురం గ్రామానికి చెందిన బుర్రి అశోక్, కోశాధికారిగా నియమించడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఇసంపెల్లి ఐలయ్య, ముఖ్య సలహాదారులుగా కన్నం సత్య పుటికల ప్రభాకర్, చింతల రాములు వడ్లకొండ సంజీవ సింగారపు విజయ్ లు పాల్గొన్నారు.

## వైవిధ్యభరితమైన భారత సంస్కృతి ప్రపంచానికి ఆదర్శం. హెచ్ఎం పి అర్పిత



నర్సంపేట, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని ఈరోజు జెడ్పీహెచ్ఎస్ గురజాల పాఠశాలలో కడు రమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్పిత మేడం మాట్లాడుతూ, భారతదేశం ఒక విశిష్టమైన దేశమని మన దేశంలో విభిన్న సంస్కృతులు సంప్రదాయాలు వేష భాషలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రభోధిస్తాయని అన్నారు. 28 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలలో 140 కోట్ల మంది ప్రజలు విభిన్న ఆహారపు అలవాట్లు సంస్కృతు లు వేష భాషలు కలిగి ఉన్నప్పటికీ ఐకమత్యంతో కలిసి ఉంటూ దేశసమగ్రత ను కాపాడుతూ ప్రపంచానికే ఇంద్రధనస్సుల ఆదర్శం గా నిలుస్తు నారని అన్నారు విద్యార్థిని విద్యార్థులు మన దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను అవగాహన చేసుకుని దేశం పట్ల విశాల దృక్పథంతో మెదిలి భవిష్యత్తు భారతాన్ని మరింత పటిష్టంగా 10 మందికి పరమానందాన్ని పంచిపెట్టేలా తీర్చిదిద్దాలని ఉద్బోధించారు ఈరోజు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి చెందిన సంస్కృతిని వేషభాషలను నృత్యాలను ఆహారం లను తయారుచేసి ప్రదర్శించారు. హర్యానా సంస్కృతిని ప్రతిబింబించేసిన 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలను ఉట్టిపడేలా తయారై వారికి ఆతిథ్యాన్ని అంది ంచారు ఆరవ ఏడో తరగతి తరగతి విద్యార్థిని విద్యా ర్థు లు ప్రదర్శించిన వివిధ సంస్కృతుల సాంప్రదా యాల పోస్టర్ మేకింగ్ అందరినీ ఆకట్టుకుంది ఈ హెచ్ఎం పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ను, దిగ్విజయంగా నిర్వ హించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు బి రమేష్, ను అభినందించారు. ఈ చంద్రశేఖర్, ఎమ్ఏ సాధత్,ఏ చంద్రకళ, బి రమేష్, ఎం రాజేష్, కే రాహుల్, డి రమేష్, పాల్గొన్నారు.

## చల్లగరిగె లో గ్రామ కమిటీ

చిట్యాల ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి): యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం కొండ కుమార్ ఆధ్వర్యంలో చల్లగరిగ లో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ కమిటీని ఎన్నుకున్నట్లు అల్లం కొండ కుమార్ తెలిపారు. గ్రామ కట్ల మహేష్ దూడపాక శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిపెల్లి నరేష్ సహాయ కార్యదర్శి పినగాని సురేష్ గొల్లపెల్లి నగేష్ సెక్రటరీ ప్రచార కార్యదర్శిలు గువ్వ శ్రీకాంత్,గొల్లపల్లి అని దూడపాక లక్ష్మణ్ అల్ల తిరుపతి దుడపక రాజు వేమునూరు రాకే ష్ లు ఎన్నికైనట్లు వివరించారు. ఎన్నికైన నూతన కమిటీ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ



పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయండిదళిత ప్రజా సంఘాల జేఏసీ విజ్ఞప్తి

**నర్సంపేట, ఏప్రిల్ , 3 (ప్రజాజ్యోతి):**

నర్సంపేట టౌన్ అంబేద్కర్ సెంటర్లో దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశానికి సభ సభాధ్యక్షులుగా దళిత రత్న గుంటివీర ప్రకాష్ దళిత ప్రజా సంఘాల జేఏసీ వహించగా ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ దళిత రత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ అందే రవి దళిత దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ....ఏప్రిల్ 5నడా.బాబు జగజీవన్ రామ్ స్థానిక పాత ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ఏప్రిల్ 5న ఉదయం 10 గంటలకు దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దాని విజయవంతం కోసం దళిత సంఘాలు ప్రజాస్వామికవాదులు హాజరై జయంతిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి. ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఉదయం 10 గంటలకు సెంట్రల్ బ్యాంక్ ముందు దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఆ కార్యక్రమానికి నగరంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల ప్రయోసామికవాదులు హాజరుకావాలని పిలుపునిస్తున్నాం. ఏప్రిల్ 14 న భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి. స్థానిక నర్సంపేట టౌన్అంబేద్కర్ సెంటర్లో జరుగు జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాశక్తి యూదుడు మాధవ రెడ్డి హాజరవుతారు కనుక. నర్సంపేట టౌన్ లోని దళిత సంఘాలు. ఆదివాసి సంఘాలు. గిరిజన సంఘాలు బిసి కుల సంఘాలు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు హాజరై. జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ పిలుపునిస్తోంది. పాల్గొన్న దళిత ఉద్యమ ప్రతినిధులు. ఈశ్వర్ రమేష్ సుధాకర్. రాంజీ. పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ వందనాలతో గుంటి వీర ప్రకాష్మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ మంత్రి సీతక్కకు వినతిపత్రం

**- ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరుశురాములు**
**- మండల అధ్యక్షులు ఎస్కే సల్మాన్ పాషా**

**కొత్తగూడ ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**

కొత్తగూడ : ప్రజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల యొక్క చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఐజేయు కొత్తగూడ మండల సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత పాలకులదేనని, మీడియా రంగాన్ని అనేక విభాగా లుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించిన తీరు నాటి పాలకులది , కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాల మంజూరు చేస్తామని అలాగే ఆరోగ్యశ్రీ , హెల్త్ కార్డుల మంజూరుచేస్తామని, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు మరియు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో విధి విధానాలు చేపడుతున్నామని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష ఐన ఇళ్ల స్థలాల మంజూరుకు కచ్చితంగా నావంతు కృషి ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేశ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, గట్టి సుధాకర్, అశోక్, దేవేందర్,పాల్గొన్నారు...



# పార్టీ శ్రేణులు హాజరు కావాలి



**చిట్యాల,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**

జై బాబు జై భీమ్ జై స్వామి దాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాబు జై భీమ్ జై స్వామి దాస్ కార్యక్రమాన్ని మండలంలోని దూత్పెల్లి గ్రామంలో నేడు ఉదయం ఏడు గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు అనంతరం ఒడితలలో ఏర్పాటు చేసే కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జిల్లా ఇన్చార్జి కైలాస్ నేత మండల ఇంచార్జ్ బానోత్ కిషన్ నాయక్ పాల్గొననున్నట్లు తిరుపతి తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గూట్ల తిరుపతి కోరారు.

# పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి:డాక్టర్ కుమారస్వామి



**మహాముత్తారం,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి అసోడా గురువారం మండలంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవి కాలంలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మండలంలోని గ్రామాలలో ఉన్నటువంటి పశువుల కోసం ఏర్పాటుచేసిన నీటి తొట్టెలను పరిశీలించారు. వేసవికాలంలో పశువులకు సోకే వ్యాధుల గురించి తెలిపారు. వడదెబ్బ మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ భరత్ బాబు మరియు సిబ్బంది అశోక్ రెడ్డి మరియు శ్రీనివాస్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకాన్నిప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి జి.నాగమణి**



**రాయపర్తి, ఏప్రిల్ 3 ,ప్రజా జ్యోతి**

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు చౌక దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ శుభసూచకమని ప్రత్యేక అధికారి నాగమణి అన్నారు. గురువారం మండలంలోనిరాయపర్తి, పెరికెడు, కొత్తూరు, కొలనపల్లి,కొండూరు, గన్నారం తిరుమలాయపల్లె, కొండాపురం, బదనపల్లి, ఏ .కి తండా, సూర్య తండ, మహబూబ్నగర్ గ్రామాల లో చౌక ధరలు దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమను మండల స్పెషల్ ఆఫీసర్. జి.నాగమణి, డి.ఎఫ్. వో, కృష్ణ రెడ్డి వైస్ చైర్మన్, తాసిల్దార్ శ్రీనివాస్. కిషన్. ఎంపీడీవో , శ్రీనివాస్ రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్లు ప్రారంభం చేసినారు. మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లు, విరభద్రం, మండల వ్యవసాయ అధికారి, ఎంపీ ఈవో ప్రకాష్. మం డల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్. సంధ్యా రాణి అసిస్టెంట్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# పత్తికుంట తండాలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**-పత్తికుంట తండాలో ఇంటింటి సర్వేలో**
**-సిపిఐ(ఎం)గ్రామ శాఖకార్యదర్శికొండ ఉప్పలయ్య**

**మరిపెడ,ఏప్రిల్03(ప్రజాజ్యోతి)**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంటతండాలో గత మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటంలేదని,అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో సామాజిక,ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై శనివారం పత్తికుంట తండాలో బృందం సభ్యు లు సర్వే నిర్వహించారు. గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది మా తండా పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని బృందానికి గిరిజన మహిళలు ఆవేదన వెళ్ళబుచ్చారు. సైడ్ కాలువలు లేవని వెంటనే సైడ్ ను ఉపాధి హామీ పనులలో భాగంగా నిర్మించాలని, కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. నందిపాటి వెంకన్న,జిన్న లచ్చయ్య, ఎర్ర వెంకన్న ,తండావాసులు జాటోత్ బుజ్జి, జాటోత్ కవిషె త,జాటోత్ కాంతి ,బుజ్జికౌసల్య,నీల,సమత,ఉమా ఉన్నారు.



# సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం




**తొర్రూరు, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**

సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సంతోష్ మాట్లాడుతూ... ..వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండలంలోనికస్నా తండాలో నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గంజి విజయపాల్ రెడ్డి,సోమ రాజశేఖర్, మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, మహేష్ యాదవ్, ఎర్ర మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, రమేష్, బానోత్ నరసింహ నాయక్, మురళి నాయక్, మధుసూదన్, భగ్య నాయక్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం

**- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**




**వెంకటాపురం, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం వెంకటాపురం మండలంలో పర్యటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నేటి నుండి సన్న బియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద,బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీఅని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగనన చేసి బీసీలకు విద్య,ఉద్యోగ,ఉపాధి,ఆర్థిక అసమానతలు తొలగి అందరు సమానత్వంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వెంకటాపురం నుండి చర్ల వరకు రోడ్డు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా..సాధ్యమైనంత వరకు రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తయ్యేలా చూస్తామని అన్నారు. అలాగే రాళ్ల వాగు బ్రిడ్జిని నూతనంగా నిర్మించడానికి రూ. 40 లక్షలు మంజూరు అయ్యాయని,తొందర్లోనే పూర్తవుతుందని తెలిపారు. కొద్దిరోజుల క్రితం చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండలంలో మొక్కజొన్న పంట సాగుతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలను పరామర్శించి వాళ్లకు ధైర్యం చెప్పి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం

**-పేదవాడికి కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం**



**టేకుమట్ల ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
మండలకేంద్రంలో ని పలు రేషన్ షాపులను సందర్శించిన బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యం ఒక్కరికి 5 కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ఒక కేజీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది దీనిని రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ఇస్తుందని గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు. రేషన్ షాపుల వద్ద మోడీ చిత్రపటం లేకుండా హడావిడి చేస్తూ మేమే ఇస్తున్నాం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు వ్యవహరిస్తున్నారూ, ఈ విషయాన్ని ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజుగౌడ్,పంజాల కుమార్,దుమ్మటి రవీందర్,బూతు అధ్యక్షుడు రామ్మోహన్ రావు,దేశెట్టి రవీందర్ తదితరులు పాలుగోన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి



**వెంకటాపురం,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం మద్యానికి బానిసగా మారాడని కుటుంబ సభ్యులు మందలించడంతో పురుగు మందు తాగి ఒకరు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని చిరుతపల్లి లో గురువారం చోటు చేసుకుంది .మృతుడి తల్లి చేలే సుగుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. చిరుతపల్లి గ్రామానికి చెందిన చేలే మధు(31)అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల క్రితం మద్యానికి బానిసై నిత్యం తాగి తిరుగుతూ ఇంట్లో ఏ పని పట్టించుకునేవాడు కాదని ,అతను తాగినప్పుడల్లా మతిస్థిమితం సరిగా లేనట్లు ప్రవర్తించేవాడని తెలిపారు .కుటుంబ సభ్యులు మద్యం తాగొద్దని చెప్పినా వారి మాట వినేవాడు కాదని, గత ఎనిమిది సంవత్సరాల క్రితం తాగిన మైకంలో పురుగుమందు తాగగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు .ప్రస్తుతం మరల మ ద్యం తాగుతూ తిరుగుతున్న క్రమంలో గురువారం ఉదయం ఎవరూ లేని సమయంలో ఇంటి ముందు ఉన్న పాకలో గుర్తుతెలియని పురుగుమందు తాగుతుండగా అటుగా వస్తున్న అతని బావ కొర్స సందీప్ చూసి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియపరిచి 108 అం బులెన్స్ సహాయంతో వెంకటాపురం సామా జిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ,పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకు వెళ్తుండగా,మార్గం మధ్య లో శాంతినగర్ గ్రామం దాటేసరికి పల్స్ పడిపోవడంతో ఏటూరు నాగారంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చెకప్ చేయించాగా ,అప్పటికే చనిపోయినట్టు పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి

**- సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి...**

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు..**



**నర్సంపేట,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ... హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడి కక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయి ంచిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివ ర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్ బుర్రి ఆంజనేయులు,హన్మకొండ సంజీవ కలకోట అనిల్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర యాక లక్ష్మి, లక్క రాజు, ఐటిపాముల వెంకన్న పైస గణేష్, నాగరాజు నర్సింహా రాములు,ఎల్లయ్య, వీరన్న, సంతోష్, పాల్గొన్నారు.

## విగ్రహప్రతిష్ఠ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**-యాదవుల కులదేవతకు నూతన ఆలయ నిర్మాణం**

**-గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన**

**-భక్తులు భారీగా హాజరుకావాలి: ఆలయ కమిటీ**



**మరిపెడ,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
యాదవుల కులదేవత ఇలవేల్పు శ్రీ శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో భక్తులు భారీగా పాల్గొనాలని రాంపురం శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ యాదవ కుల సంఘ పెద్దలు భక్తులను కోరుతున్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో నూతన ంగా నిర్మించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 13వ తారీకు వరకు వేద పండితులు బ్రహ్మశ్రీ అప్పి రవిశంకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవములు నిర్వహించడం జరుగుతుందని, ఏప్రిల్ 9న విగ్రహాల ఊరేగింపు,ఏప్రిల్ 11న గణపతి పూజ, హెూమాలు మొదలైన పూజా కార్యక్రమాలు,ఏప్రిల్ 12న స్థాపిత దేవత హవానములు,రుద్ర దుర్గా హెూమాలు,కలన్యాస వాహనము, ధాన్యాది, పుష్పాది,ఫలాది,శయ్యది వాసములు, షోడ,శోపచార పూజ, మంత్ర పుష్పము తీర్థప్రసాద వితరణ ఉంటాయని,ఏప్రిల్ 13 ఆదివారం చైత్ర బహుళ పాడ్యమి రోజున ఉదయం 8 గంటల 31 నిమిషములకు చిత్త నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తములో యంత్ర విగ్రహ ప్రతిష్ట,బలి ప్రధానము, అవృదస్థానము నేత్ర దర్శనము వేద పండితులచే ఆశీర్వచనము ఉంటాయని తెలిపారు. కావున ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు నియమ నిష్ఠలతో వచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు యాదవ కుల సంఘ పెద్దలు పిలుపునిచ్చారు. మాజీ ఎంపి టీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకా ంత్,వల్లపు లింగయ్య,కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య ,కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన ఎస్సై మహేందర్



**నెక్కొండ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)**
వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎస్సై మహేందర్ కు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఎస్ఐ మహేందర్ 14 సెల్ ఫోన్లు సుమారు రెండు లక్షల 50 వేల విలువగల వాటిని ట్రేస్ చేసి పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేయడం జరిగింది. వరంగల్ సిపి, ఈస్ట్ జోన్ డిసిపి ఆదేశాల మేరకు సెల్ ఫోన్లు బాధితులకు అందజేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోగొట్టుకు న్నటయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. సెల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో ప్రతిభకనబరిచిన విపిసి మంజు ల, పిసి నరేష్ లను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

# యూనివర్సిటీలో లాఠీచార్జిని నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**తొర్రూరు,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ గురువారం తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్బంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు. కేసిఆర్ కంటే ఎక్కువ నియంతృత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అద్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్,మచ్చ ఉదయ్, సెంట్రల్ యూనివర్సిటీ లో లాఠీచార్జి ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్బంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు. కేసిఆర్ కంటే ఎక్కువ నియంతృత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అద్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్, ఉదయ్ రేవంత్ శ్రీకాంత్ ,బన్నీ, కరుణాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆత్మగౌరవానికి ప్రతీక సన్నబియ్యం పథకం.

**-టీ.పి.సి.సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.**



**రాయపర్తి, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలోని ప్రజలు ఆత్మగౌరంతో ఉండాలనే కోరికతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడం జరిగిందని టీ.పీ.సీ.సీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కలిసి మండలంలోని గ్రామాలలో సన్నబియ్యం కార్యక్రమాన్ని రేషన్ షాపుల్లో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనవంతులు సన్నబియ్యం తింటున్నారని, చౌక డిపోల ద్వారాపంపిణీ జరుగుతున్న దొడ్డుబియ్యం తినలేక పోతున్నారని దళారులు వాటిని వారి వద్ద కొనుగోలు చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని గ్రహించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంతో మాట్లాడి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ధనవంతులు తినే సన్న బియ్యం పేదలకు కూడా అందించాలని లక్ష్యంతో ముందుకు వచ్చి పథకానికి ముందస్తుగా సన్న వడ్లను ప్రతి రైతు పండించాలని కోరారని, రైతులు పండించిన సన్నబియ్యానికి 500 రూపాయలు బోనసుగా అందించారని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని చేసి చూపిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని మూడు రేషన్ షాపుల్లోనూ, తిరుమలాయ పెల్లిలో 2రేషన్ షాపుల్లోనూ, గన్నారం, కొండూరు, కేశపురం,కొలను పెల్లి గ్రామల హాలో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆకల సురేందర్రావు, ఏం. డి నయీం, యాకూబ్ నాయక్, వెంకన్న, కాజా, మండల ప్రత్యేక అధికారి నాగమణి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్,ఎం. పి. డి. ఓ కిషన్,

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్**

**-ధర్మరావుపేటలో సన్నబియ్యం పథకం ప్రారంభం**



**గణపురంఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గణపురం సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ధర్మరావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు. జిలుపరపు సాయిలు,లు అన్నారు. గురువారం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో డీలర్ నారగాని ఎల్ల స్వామి గౌడ్ రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల కోసం ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు .ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థికపరమైన లబ్ధి చేకూర్చాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు ధనిక పేద తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు ఆకుల సుభాష్ సొసైటీ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్ ఆకుల సదానందం చింతరెడ్డి సమిరెడ్డి కొడారి బాబు యాదవ్ గండు శ్రీధర్, కేశెట్టి బాబు ఎర్రం మల్లయ్య మహిళలుపాల్గొన్నారు.

## మున్నూరుకాపు మహాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- హైదరాబాద్ ఫేవరెట్ మైదానంలో**

**మున్నూరుకాపు సంఘము జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్ పటేల్**



**గణపురం ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
మున్నూరు కాపు సామాజిక వర్గం పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా వచ్చే నెల (మే మాసంలో) హైదరాబాద్ పరేడ్ మైదానంలో “మున్నూరు కాపు మహా గర్జన” పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని మున్నూరుకాపు సంఘము ప్రముఖులు తెలిపారు. అలాగే ఈ యొక్క భారీ బహిరంగ సభను నిర్వహించడానికి ముందుగా ఏప్రిల్ 13న నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయుచున్నారు. ఈ యొక్కసమావేశానికి మన జిల్లాలోని ముఖ్యమైన మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా కమిటీ అనుబంధ సంఘాల కమిటీలైనా ఉద్యోగ, యువజన, రైతు, మహిళ, విద్యార్థి , సాంకేతిక, సోషల్ మీడియా బాధ్యులు, మండల అధ్యక్ష ,కార్యదర్శులు గ్రామ అధ్యక్ష ,కార్యదర్శులు పాల్గొనాలని కోరుతున్నాము.

## సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం

**తొర్రూరు, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, కిషన్ యాదవ్, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్, మనోహర్,జలగం వెంకన్న, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రేయస్ ప్రతిభ



**గణపురంఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల శ్రేయస్(బిట్టు)జేఎన్‌వీఎస్‌టీ(జవహర్ నవోదయ విద్యాలయ సమితి టెస్టు) 2025 6వ తరగతి ప్రవేశపరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభ ఆధారంగా 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల సురేష్ సుజిత దంపతుల చిన్న కుమారుడైన శ్రేయస్ భూపాల పల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్నాడు. కాగా, నవోదయ విద్యాలయానికి ఎంపికైన చిన్నారి శ్రేయస్‌ను పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబసభ్యులు, స్థానికులు, బంధుమిత్రులు అభినందించారు. ప్రతిష్టాత్మకంగా భావించే నవోదయ విద్యాలయానికి శ్రేయస్ ఎంపికవడంపై వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**-మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**




**పాలకుర్తి ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** 27 న వరంగల్ లో బిఆర్ఎస్ రజితోత్సవ భారీ బహిరంగసభకు జన సమీకరణ చేసి సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మండల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధ్యక్ష కార్యదర్శులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర విగ్రహ ,ధ్వజ స్థంభ ప్రతిష్ట హెూమం కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ ఛైర్మెన్ యం మనోజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు, కరిమిల్ల దుర్గ రావు, వేల్పుల శ్రీనివాస్, అర్చకులు, గుడి నిర్వహణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ముఖ్య నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి

**ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**




**జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** జిల్లాలోని జాఫర్గడ్ మండలంలోని రేగటి తండా గ్రామ పంచాయతీలో గల ప్రజాదరణ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ (బాలుర)ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ్రమ రికార్డులతో పాటు చిన్నారులకు కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలు, భోజన వసతులు, వైద్య, విద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే ఆశ్రమంలోని భోజనశాల, వంట గది, మూత్రశాలలు, వసతి గృహాలు, అధ్యయన గది, పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించి, పిల్లలకు మెరుగైన సంరక్షణ అందించే విధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాలల న్యాయ చట్టం - 2015 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ కోసం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (నమోదు పత్రం) కలిగి ఉండాలన్నారు. అదే మండలంలోని లక్ష్మీనాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని ఏబీ తండాలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రౌండింగ్ పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిని డి. ఫ్లోరెన్స్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ప్రజాదరణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ పుష్పారాణి, తిమ్మరెడ్డి, పూజిత, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

**-టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.**



**రాయపర్తి ,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి పట్టణం, తిరుమయపల్లి, గన్నరం,కోండూరు, కేశవపురం ,కోలన్ పల్లి గ్రామలలో..తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాని అధికారులతో పాటు పాల్గొని ప్రారంభించినమాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి,బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,ఆకుల సురేందర్రావు,కుంట రమేష్,డీఎఫ్.ఓ నాగమణి,ఎం.పీ.డీ.ఓ గుగులోత్ కిషన్ నాయక్,డి .టీ ఓ. శ్రీనివాస్ రేడ్డి,ఆర్.ఐ చంద్రమోహన్,ఎం .పి .ఓ ప్రకాష్‌రాయపర్తి పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గిరగాని రాజు, కేశవపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ సుధాకర్,తిరుమల పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి,గన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టె ఎల్లేష్ నయీమ్,గారే బిక్షపతి,ఎండీ కాజామియా ,ఉస్మాన్,మల్యాల నరసింహమూర్తి,వెంకన్న, రఫిక్, పోగులకొండ వేణు,యాకుబ్,గిరిగాని వేణు,ప్రవీణ్,ఫెరోజ్, పట్నం సురేష్, రాజశేఖర్,నరేందర్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం తిమ్మాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక..

**గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యామ్, అధ్యక్షుడిగా దామెర తరుణ్**

**ప్రధాన కార్యదర్శిగా గూడెం నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక..**

**అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి..**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలు,**

**జిల్లా కో కన్వీనర్ రాజమౌళి పిలుపు...**



**ఎల్కతుర్తి ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యామ్, అధ్యక్షుడిగా దామెర తరుణ్, ఉపాధ్యక్షుడిగా గూడెం దినేష్, ప్రధాన కార్యదర్శి గూడెం నాగరాజు, సంయుక్త కార్యదర్శి వెల్తురు ప్రశాంత్, కోశాధికారి గూడెం దినేష్, కమిటీ సభ్యులుగా తాళ్ల పెల్లి రంజిత్ గౌడ్, మడిపల్లి రమేష్, శ్రీరాముల కృష్ణమూర్తి, సందెల శ్రీకాంత్, గూడెం లింగయ్య, వెల్తూరి గణేష్, గాజుల రమేష్, కానుకుంట్ల శంకరాచారి, దుర్గనపు రాజమౌళి, పసుల జగదీష్, మూల బాలకృష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరలు, జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళిలు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ప్రజలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలలో రైతుబంధు,రైతుబీమా సంక్షేమ పథకాలు రైతుల భద్రతకు కల్పించిన అద్భుత కార్యక్రమాలు. రైతులకు జీవనోపాధిని మెరుగుపరి చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి, ఎడవల్లి సోమల్లయ్య, కమ్మగాని నాగయ్య పన్నీరు వెంకన్న పెనుగొండ రమేష్ సీనియర్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లు దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించండి

**-ప్రజలు నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి**
**-ఎస్ఐ రేఖ అశోక్**
**-పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్ఐ**



**గణపురం ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** ఎవరైనా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు దొరికితే స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని నూతన టెక్నాలజీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. ఇటీవల సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు గురువారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారిలోకర్కపల్లి గ్రామానికి చెందిన తూముల రాకేష్,బుర్రకాయల గూడెం కు చెందిన బూర రాములు గణపురం మండలం కేంద్రానికి చెందిన దండుగుల గణేష్ కొండాపూర్ కు చెందిన మామిడి జనార్ధన్, బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా లు తమ ఫోన్లు పోయాయని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా, గణపురం పోలీసులు మొబైల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేఖ అశోక్ మాట్లాడుతూ ప్రజలకు మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అధునాతన టెక్నాలజీనీ ఉపయోగించి మొబైల్స్ ను సులువుగా గుర్తించవచ్చని, దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్ లో అప్పగించి మంచి మనసును చాటుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్లు అందుకున్న వ్యక్తులు గణపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**-వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి**



**వరంగల్ సిటీ,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11 శుక్రవారంన వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు నమోదు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

## తాడిచెట్టిపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**-వెంకటేశ్వర్లు గౌడ్ పరిస్థితి విషమం వరంగల్ ఆస్పత్రికి తరలింపు**



**గణపురంఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రానికి చెందిన గడ్డమీది వెంకటేశ్వర్లు గౌడ్ అనే గీత కార్మికుడు గురువారం ఉదయం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లు గౌడ్ రోజువారి పనిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో పైకి వెళ్లిన అనంతరం జారీ కింద పడడంతో నడుముకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో పాటు భుజం తొడ భాగంతో పాటు పక్కటెముకలు విరిగిపోవడంతో పరిస్థితి విషమంగా ఉంది. నిరుపేద గీత కార్మికుడైన వెంకటేశ్వర్లు గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బండి నాగరాజు గౌడ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకుల ముందస్తు అరెస్ట్



**స్టేషన్ ఘన్పూర్ ప్రతినిధి, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం అక్రమంగా హెచ్ సియూ భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఏఐఎస్ఎఫ్ నాయకులను స్టేషన్ ఘనపూర్ పోలీసులు గురువారం తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యునుస్, నాయకులు పృథ్వి మాట్లాడుతూ పచ్చని అడవిని ప్రభత్వం నాశనం చేస్తుందని హెచ్ సి యూ భూములను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పచెప్పెందుకు చూస్తుందని ప్రజాపాలన అంటూ మాటలు చెప్పి పోలీస్ పాలనను నిర్వహిస్తుందని బుల్డోజర్ లు ఎక్కించి యూపీ తరహా నియంతృత్వ పోకడలకు పోతుందని, రేవంత్ ప్రభుత్వం నిలబడాలంటే యూనివర్సిటీ భూముల జోలికి రావద్దని వస్తే ప్రభుత్వ మనుగడ కష్టం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థి ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అట్లాంటి విద్యార్థి లోకం యూనివర్సిటీ భూముల కోసం మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. ఈసందర్భంగా మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్.సి.యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్సీయూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 41

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్ ... వార్త కథనానికి స్పందించిన జిల్లా అధికారులు...

**- అనాథ పిల్లలకు ఆదుకుంటామని భరోసా**



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** కఠిన పేదరికం లో ఉంటూ తినడానికి తిండిలేక కూలీనాలీ చేసుకుంటూ బ్రతుకుతూ చిన్న వయస్సులో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పిల్లలపై ప్రజా జ్యోతి దినపత్రిక తమ బాధలను అధికారులకు దృష్టికి తీసుకెళ్లింది. తల్లి తండ్రి లేక అనాథలుగా మారిన పిల్లలు అని హెడ్లైన్ తో వచ్చిన వార్త కు జిల్లా సీడీపీవో సత్యవతి , డీసీపీఓ రవికాంత్ వెంటనే స్పందించి సంబంధిత మండల అధికారులకు ఎంక్వయిరీకి ఆదేశించారు. జిల్లా ఉన్నత అధికారుల అదేనుసారం మండల అంగన్వాడీ సూపర్వైజర్ ఝాన్సీ ,స్థానిక అంగన్వాడీ టీచర్లు తో పాటు పెద్దబాయి తండా గ్రామానికి చేరుకుని బాధితుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. తల్లి తండ్రి లేని వర్ష,శిరీష తో పాటు అదే ఇంట్లో ఉన్న మరో ఇద్దరు అబ్బాయి లను కూడా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ ద్వారా షెల్టర్ కల్పించి చదువుతో పాటు పిల్లల పూర్తి బాధ్యత తీసుకుంటామని సిడిపిఓ సత్యవతి, డీసీపీఓ రవికాంత్ బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండా మాజీ సర్పంచ్ సునీత – రమేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జామ మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక



**కొడకండ్ల /జనగామ, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** జామా మస్జీద్ కొడకండ్ల నూతన కమిటీని బుధవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ హనీఫ్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ సలీం, మహమ్మద్ షన్న, జనరల్ సెక్రటరీగా మహమ్మద్ ఆసిఫ్, ట్రెజరర్ గా అబ్దుల్ హమీద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** మండలంలోని వాల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించాలని గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షించే ఉత్సవం. వేడుకలు భక్తులకు భద్రంత కల్పించాలని, ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపడుతోందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసరాల్లో శుభ్రత, తాగునీరు, టెంట్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి,పోలీస్ శాఖ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించాలని తెలిపారు. అన్నదానం, ప్రసాద విభాగాల నిర్వహణ, భక్తులు ఉండే ప్రదేశాల్లో క్యూలైన్లకు అధికారులు సహకరించాలని తెలిపారు. ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథలు నిర్వహించే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి ని కలిగించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో వెంకన్న,తహసీల్దార్ శ్రీనివాస్, పోలీస్ అధికారులు సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ఆలయ ఈవో మోహన్ బాబు, అర్చకులు ధర్మకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**-ఎమ్మెల్యే మామిడాల యశోశ్విని రెడ్డి**



**పాలకుర్తి ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గ్రామాల నుండి వచ్చే ప్రజలతో రద్దీగా ఉంటుందని వాహనాలతో ప్రజలకు భద్రత కల్పించడానికి రోడ్లపై అవసరమైన చోట స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలకు తక్షణమే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్ల పనులు ప్రారంభించ డంతో వ్యాపారస్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనాల రద్దీ పెరగడంతో ప్రమాదాలు జరుగుతున్నావని, గత రెండు నెలల నుండి ప్రమాదాలకు గల కారణాలు నివారిం చేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రమాదాలు నివారించేందుకే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి,పోలీస్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్యేతో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, నాయకులు, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డీకే నగర్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**వరంగల్ సిటీ, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట పటిమను కొనియాడాలని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం డివిజన్లోని దొడ్డి కొమురయ్య (డీకే నగర్) లో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించి ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మరణంతో తెలంగాణలో రజాకార్లతో పాటు వారికి తొత్తులుగా వ్యవహరించిన దొరల అరాచకాలు వెట్టి చాకిరీని ప్రజలు ఎదిరించారన్నారు. అటువంటి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం చేపట్టడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఉర్సు చెరువు వద్ద నివసిస్తున్న ప్రజలందరూ కాలనీకీ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టుకోవడం వలన నిత్యం వారిని స్మరించుకున్న వాళ్ళం అవుతున్నామన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండే రాజు, కార్యదర్శి పోలెపాక మల్లేశం, కోశాధికారి కుండె కుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్, నాయకులు మరుపల్ల గౌతం, పోలేపాక రాజన్ బాబు, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, చీర రమేష్, దాసరి రాజు, చింతపట్ల ప్రశాంత్, నామాల రాజు, సాయినాథ్, ఎండి అమర్, తౌటం నరసింహ, కవిత, రమా, విజయ, దేవమ్మ, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## ములుగు అంబేద్కర్ విగ్రహం వద్ద చలివేంద్రం ప్రారంభం

**-ప్రారంభించిన కాంగ్రెస్ నేత బొచ్చు సమ్మయ్య**
**బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామిండ్ల రాజేందర్**




**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్, 3(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాకేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ,నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు సంయుక్తంగా గురువారం చలివేం ద్రాన్ని ఏర్పాటు చేశారు.ఆ చలివేంద్రా న్ని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు బొచ్చు సమ్మయ్య,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు రామిండ్ల రాజేందర్ లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ. .ఎండలో బస్టాండ్ కు వచ్చే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ,నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు,డివైఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కలువల రవీందర్ ,కళాకారుల సంఘం నుండి పోరిక శ్యామల్ నాయక్,స్థానిక నాయకులు సతీష్,జన్ను రఘు,కుర్రి దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడం మరియు బుధవారం జరిగిన చలో హెచ్ సి యు కార్యక్రమంలో బీజేవైఎం నాయకుల పట్ల పోలీసుల ప్రవర్తనను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) వరంగల్ శాఖ తీవ్రంగా వ్యతిరేకించింది. గురువారం వరంగల్ చౌరస్తాలో కాంగ్రేస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. విశ్వవిద్యాలయం భూములను, అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలని బీజేవైఎం డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి పరిపాలన చేయరాక పోతే వెంటనే రాజీనామా చేయాలని అంతేగాని హైదరాబాద్ మహానగరానికి ఆక్సిజన్ లాంటి సెంట్రల్ యూనివర్సిటీ బయోడైవర్సిటీ పార్క్ ని తనకు అనుకూలించే ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అమ్మడం సరికాదని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల భావి భవిష్యత్తు కోసం ఉంచబడిన సెంట్రల్ యూనివర్సిటీని అన్యాక్రాంతం చేయడానికి చూస్తే భారతీయ జనతా పార్టీ సహించబోదని దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎర్రగోల్ల భరత వీర్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే దాని వారసత్వంగా రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ భూములను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని వెంటనే ఆపకపోతే ఉద్యమం తీవ్రతరం చేసి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తూ ఎక్కడికక్కడ రాష్ట్ర ప్రభుత్వ మరియు నాయకులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రావణ్ గారు బిజెపి వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, ప్రణయ్, రాళ్ల బండ మున్నా, వినయ్ పటేల్ పాల్గొన్నారు.

## మాట తప్పిన యజమాని, యజమాని ఇంటి ముందు మృతుడి కుటుంబ సభ్యులు ధర్నా



**శాయంపేట,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** యజమాని ఇంటి ముందు మృతుడి కుటుంబ సభ్యుల ధర్నా పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన మాదం కొమురయ్య అదే గ్రామానికి చెందిన పిన్నింటి కిషన్ రెడ్డికి 30 సంవత్సరాల నుండి పాలేరుగా పనిచేస్తున్నాడు, జనవరి 11న యజమాని వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ మోటర్ సగ పెడుతుండగా ఒక్కసారిగా కరెంటు షాక్ రావడంతో కొమురయ్య అక్కడికక్కడే మృతి చెందాడు, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు యజమాని వ్యవసాయ భూమి వద్దనే కరెంట్ షాక్ తో కొమురయ్య చనిపోయాడనే నేపంతో మృతుడి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలంటూ యజమాని ఇంటి ముందు బంధువులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నాలు చేశారు. గ్రామంలో ఉన్న కొంతమంది పెద్దమనుషులు జోక్యం చేసుకొని మృతుడి కుటుంబ సభ్యులకు నష్టపరిహారంగా 20 లక్షల రూపాయల ఇచ్చేటట్టు చేసి కాగితాలు రాయించి మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు . మృతుడి దాన సంస్కారాలకు రెండు లక్షలు ఇచ్చి మిగతా 18 లక్షలు మార్చి 15న ఇచ్చే విధంగా ఇరువురు పెద్దమనుషులు తీర్మానాలు జరిపారు. మార్చి 15న యజమాని పిన్నింటి కిషన్ రెడ్డిని మృతుడి కుటుంబ సభ్యులు మిగతా డబ్బులు అడగడంతో వాయిదాలు పెట్టుకుంటూ వస్తూనే ఉన్నాడు, గురువారం యజమానిని డబ్బులు అడగగా నేను 5 లక్షల వరకే ఇస్తాను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి ఎక్కడికి వెళ్తారు వెళ్ళండి అంటూ మృతుడి కుటుంబ సభ్యులను బెదిరించాడు, దీంతో మృతుడి కుటుంబ సభ్యులు యజమాని ఇంటి గేటుకు కొమురయ్య శ్రద్ధాంజలి ఫ్లెక్సీ అంటించి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని తెల్లారి యజమానిని పోలీస్ స్టేషన్కు పిలిపించి మీకు వచ్చే డబ్బులు ఇచ్చే విధంగా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించుకున్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**పర్వతగిరి, ఏప్రిల్ , 3 (ప్రజాజ్యోతి):** మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యాలయం విద్యార్థి భూక్య తిరుపతి తండ్రి పరమేష్ (హాల్ టికెట్ నెంబర్ 3635007 ) ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాలలో జవహర్ నవోదయ స్కూల్ వరంగల్ నందు సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి అభినందిస్తూ, సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్ వర్ధన్న పేట ముఖ్య సలహాదారులు గడ్డం వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా సహాయ కార్యదర్శి కోడూరు అశోక్ కుమార్,వర్ధన్న పేట జోన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి హరికుమార్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత



**-జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి**

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి**

**-జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర**

**మరిపెడ,ఏప్రిల్ , 3(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగానిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ అన్నారు.ఏఐసిసి పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వారు మరిపెడ మండలం తానంచర్ల రెవెన్యూ పరిధిలోని అజ్మీరా తండ,కోట్యాతండా, వాల్యాతండా గ్రామ పంచాయితీల పరిధిలోని దక్నతండా, అజ్మీరాతండా, ఆర్లగడ్డతండా,చౌలతండా, కోట్యాతండా, వాల్యాతండా గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మాగాంధీ,బిఆర్ అంబేడ్కర్ చిత్రపటాలను చేత బూని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలు,ప్రతిజ్ఞ చేశారు.అనంతరం యాత్ర ప్రాముఖ్యతనువివరించారు. వారు మాట్లాడుతూ భారత దేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.గత పదేళ్లుకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బదీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యం వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయల్సిన పాలకులు నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరస్తున్నారని ఆరోపించారు.దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన న్యాయం కల్పించాలన్నారు.మన దేశ భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్.జై సంవిధాన్ నినాధాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ప్రజలను, కార్యకర్తలను కోరారు.రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, నాయకులు శశినందన్ రెడ్డి,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు అజ్మీరా శ్రీను, కోట్యాతండా మాజీ ఉప సర్పంచ్ లింగన్న, వాంకుడోత్ రవి నాయక్, శంకర్, రాజారాం నాయక్,సోమన్న, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.